విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

పంటలకు మద్దతు ధర చట్టం చేయాలి

విశాలాంధ్ర-గన్నవరం : రైతులు పండించిన పంటల అన్నిటికీ మద్దతు ధర చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడి యలమందరావు డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమంలో చనిపోయిన రైతులకు నిరసనగా రైతుసంఘం పిలుపు మేరకు సోమవారం గన్నవరంలో వామపక్ష రైతు సంఘాలు ట్రేడు యూనియన్ల ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సీపీఎం కార్యాలయం నుండి కొత్తపేట పాత గన్నవరం గాంధీబొమ్మ సెంటర్ మీదుగా జాతీయ రహదారి మీదుగా సీపీఎం కార్యాలయం వరకు చేశారు. ఈ సందర్భంగా యలమందరావు మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దులో రైతులపై కాల్పులు జరిపిన హర్యానా పోలీసులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూ.2 లక్షల వరకు రైతు రుణాల రద్దు చేయాలని, అన్ని పంటలకు బీమా పథకం అమలు చేయాలి, తుఫాన్‌తో నష్టపోయిన కౌలురైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. స్కైల్‌ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట నష్టపరిహారం చెల్లించాలని, ఉపాధి హామీ పథకం బలోపేతం చేసి రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని, కేరళ తరహా రైతు విమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ముక్కమాల ఉమామహేశ్వరావు, శనగల సుబ్బారెడ్డి, కాట్రగడ్డ రామచంద్రజోషి, గొంది శోభనాచలపతిరావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు, సూరగాని సాంబశివరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కట్టవరపు విజయరావు, సీపీఐ, సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

నల్లచట్టాలను రద్దు చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-మచిలీపట్నం : రైతాంగానికి నష్టదాయకమైన నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పంజాబ్ హర్యానా బోర్డర్లో జరుగుతున్న రైతాంగ ఉద్యమానికి మద్దతుగా ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్టియుసి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కోనేరు సెంటర్ నుండి లక్ష్మీ టాకీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ రైతాంగ పోరాటానికి తలవంచి హామీ ఇచ్చి సంవత్సరాలు అవుతున్న ఆ హామీలను అమలు చేయని పరిస్థితి. ప్రధాని మంత్రి మోడీ ఇచ్చిన హామీలను వెంటనేఅమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించి నష్టదాయకమైన చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మచిలీపట్నం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఓ ఎల్ రావు, బెల్లంకొండ కోటేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎర్రం శెట్టి ఈశ్వరరావు, మోదుమూడి నాగరాజు,సిఐటీయు కృష్ణాజిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, ఎల్ఐసి యూనియన్ నాయకులు టి.చంద్రపాల్, బిఎస్ఎన్ఎల్ యూనియన్ నాయకులు ఏడుకొండలు, ఎండి యూనస్ సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జై రావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈడే రామారావు, కెవిపిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎంఏ బెనర్జీ, డి సత్యనారాయణ, ఐ ఎన్ టి సి నాయకులు కే చంద్రశేఖర్ తది తరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో ట్రాక్టర్లు, బైక్లతో రైతుల ర్యాలీ

విశాలాంధ్ర-చల్లపల్లి : ఢిల్లీలో రైతులపై మోడీ ప్రభుత్వం మారణకాండను ఆపాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, కౌలురైతు సంఘం ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావులు అన్నారు. ఆలిండియా కిసాన్ సభ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం చల్లపల్లిలో రైతులు ట్రాక్టర్లు, బైక్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్లో జరిగిన సభలో నేతలు మాట్లాడుతూ, మోడీ ఇచ్చిన హామీని అమలుచేయాలని కోరితే ఒక రైతును ప్రభుత్వం చంపేసింద న్నారు. టియర్ గ్యాస్ ప్రభావంతో రైతులకు కళ్లు, చెవులు దెబ్బతిన్నాయన్నారు. భారతదేశ రైతులపై మారణకాండ సాగిస్తున్న మోడీకి ఒక్క క్షణం కూడా అధికారంలో ఉండే హక్కులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రం నుంచీ ప్రారంభమైన ర్యాలీ చల్లపల్లి పురవీధుల్లో సాగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శులు యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, బండి ఆదిశేషు, సీఐటీయూ జిల్లా నేత శీలం నారాయణ రావు, మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, సీపీఐ నేత మల్లు పెద్ది బోసు, రైతుసంఘం నేతలు వేమూరి రమేష్బాబు, మేడంకి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మీర్ రిజ్వాన్‌లు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు పింఛన్ ఇవ్వాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందనలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మకు వినతిపత్రం అందజేశారు. అర్హులైన చేనేత కార్మికులను ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వెంటనే పింఛన్ విధానాన్ని మొదలు పెట్టాలని, 50 సంవత్సరాలు నిండి చేనేత గుర్తింపు కార్డు పొందిన ప్రతి వ్యక్తికి పింఛన్ మంజూరు చేయాలని, రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టా హేమ సుందర రావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి యక్కల పితాంబరధరరావు, కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి బి. బాలసుబ్రమణ్యం, సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, తుమ్మ చిన్న కొండయ్య, కె.విగ్నేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటాం

ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్

విశాలాంధ్ర-మోపిదేవి : ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని ఏలూరు రేంజ్ డీఐజీ జివి అశోక్ కుమార్ పేర్కొన్నారు. మోపిదేవిలో రూ. 150 కోట్లతో నూతనంగా నిర్మించిన మోడల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబుతో కలసి డీఐజీ అశోక్ కుమార్, ఎస్పీ నయిమ్ అస్మీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ మోపిదేవి లో పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాలలో శాంతి భద్రతలకు విఘతం కలగకుండా నియంత్రించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతీ సవివాలయానికి ప్రత్యేకంగా మహిళా సంరక్షణ కార్యదర్శిని ఏర్పాటు చేసి గ్రామాల్లో శాంతిభద్రతలు పరిరక్షిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రాల్లో దిశా పోలీస్ స్టేషన్ల ఏర్పాటు, దిశా యాప్ ల ద్వారా మహిళలకు శాంతి భద్రతలు కల్పించటంలో ఎంతో చురుకుగా పని చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మోపిదేవి పోలీస్ స్టేషన్ కు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ వెలువడేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడీ ఛైర్ పర్సన్ ఉప్పాల హారిక, గ్రామ సర్పంచ్ నందిగం మేరీ రాణి,అవనిగడ్డ డిఎస్పీ మురళీధర్, అవనిగడ్డ, చల్లపల్లి సీఐలు త్రినాధ్, నాగ ప్రసాద్, సర్పంచ్ నందిగం మేరీ రాణి, ఎస్ఐలు సత్యనారాయణ, చిన్నబాబు, శిరీష, సుబ్రహ్మణ్యం, ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-చల్లపల్లి : ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. పురిటిగడ్డ పరిసర గ్రామాలకు చెందిన నిరుపేద వృద్ధులకు, చల్లపల్లిలో కోమలానగర్, నారాయణరావు నగర్ కాలనీలో నివసిస్తున్న సంచార జాతుల వారికి మొత్తం 120 కుటుంబాల వారికి సుమారు లక్ష రూపాయల విలువైన నిత్యావసర సరుకులను ఐవీఎం డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అందచేశారు. ప్రతి నెలా నిరుపేదలకు ఐవీఎం తరపున డాక్టర్ సురేష్ సరుకులను వితరణగా అందిస్తూ పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

గుడివాడ రైల్వేస్టేషన్‌కు 26.78 కోట్లు

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత స్టేషన్ల శంకుస్థాపన, పునరాభివృద్ధి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా చేసిన 554 అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ వేడుకల ప్రత్యక్ష ప్రసారం రైల్వే అధికారులు నిర్వహించారు. అనతరం జరిగిన సభలో రైల్వే అధికారులు విజయవాడ సీనియర్ డివిజనల్ ఎన్విరాన్మెంటల్ హౌస్ కీపింగ్ మేనేజర్ యం.కిషోర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజాబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్‌లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 554స్టేషన్ల పునారాబివృద్ధి, 15వందల రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌ల శంకుస్థాపన, ప్రారంభోత్సవ, జాతికి అంకితం ప్రదాని చేయడం జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రైల్వే స్టేషన్ మాస్టర్ డి.రమేష్‌బాబు, సిసిఐ భగవాన్‌నాయక్, అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారావు, బిజెపి అధ్యక్షుడు యర్రపోతు అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు సీఎం రీలీఫ్ ఫండ్ ఓ వరం : సింహాద్రి

విశాలాంధ్ర-అవనిగడ్డ : అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరంలా ఉందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో కోడూరు మండలం, కోడూరు గ్రామానికి చెందిన దాసరి కృష్ణ కుమార్తె లిఖితకు రెండు లక్షల రూపాయల విలువ గల చెక్‌ను , నాగాయలంక మండలం, నాగాయలంక గ్రామానికి చెందిన గురివిందపల్లి మోహన్‌రావు కుమారుడు రాకేష్‌కు ఇరవైవేలు రూపాయలు విలువ గల చెక్‌లను సింహాద్రి పంపిణీ చేసి మాట్లాదారు. గడిచిన 5 సంవత్సరాలు నవరత్నాల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్న విద్య విషయంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టాలని సింహాద్రి కోరారు. ఈ కార్యక్రమంలో పాత ఎడ్లంక మాజీ సర్పంచ్ సైకం బాబూరావు, గోళ్ళ నాగేశ్వరరావు, కోడూరు, నాగాయలంక మండలాలకు చెందిన వైసిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు కట్టుదిట్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం : ఈనెల 29వ తేదీ ముఖ్యమంత్రి పామర్రు పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం పామర్రులోని ఆరేపల్లి కళ్యాణమండపంలో మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకటరామయ్య, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌తో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న విద్యాదీవెన పథకాన్ని 2023-24 సంవత్సరానికి ముఖ్యమంత్రి ఈనెల 29వ తేదీన ప్రారంభిస్తారని, ఈ సమావేశానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు, మజ్జిగ, ఆహారం, తదితర ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. హెలిపాడ్, రోడ్ షోమార్గంలో, సభాస్థలివద్ద, గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, కృష్ణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ పి. వీర బ్రహ్మచారి, డిఆర్డిఏ పిడి సి.ఎస్.ఆర్ ప్రసాద్, ద్వామా పిడి జీ.వీ సూర్యనారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం

విశాలాంధ్ర-గుడివాడ : అనారోగ్యల బారిని పడిన చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించడం గొప్ప విషయమాని 1,2టౌన్ సి.ఐలు కె.ఇంద్రశ్రీనివాస్, ఎం.నాగదుర్గరావు, ఏరియా అసుపత్రి మెడికల్ అఫీసర్ కృష్ణదోర, ఎస్.ఐ గౌతమ్‌కుమార్, టిఎస్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయిలు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఏరియా అసుపత్రిలో వైఆర్‌జి కేర్ ప్రోజెక్టు, స్థానిక గుడ్‌మెన్‌పేటలోని లవ్ అండ్ కంపాషన్ మినిస్ట్రీస్ వేశపోగు జాకబ్ మెమోరియల్ చర్చ్ వేశపోగు జాక్ టీమ్, జాక్ బ్రెంట్ రాయ్, రేవ పాస్టర్ వేశపోగు విజయబాబు ఆధ్వర్యంలో 25 మంది చిన్నారులకు పౌష్టిక ఆహారాలను సిఐల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రేవ పాస్టర్ వేశపోగు విజయబాబు మాట్లాడుతూ దేవుని కృపవల్ల తమ చర్చి అధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమలు చిన్నతనంలోనే ప్రాణాంతకరమైన వ్యాధిగ్రస్తులకు 16 రకాల బలవర్ధక ఆహార వస్తువులు పంపిణీ చేయడం జరిగుతుందన్నారు. తమ సంస్థ ద్వార ఏజెన్సీలో ఉన్న ట్రైబల్స్ ప్రజలకు దస్తులు, ఆహార వస్తువులు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టరమ్మ హన్న, గుడ్‌మన్‌పేట చర్చి పెద్దలు బలసాని కోటయ్యచ మామిళ్ళ ఏసురత్నం,యోహన్, బాలు తదితరులు పాల్గొన్నారు.

దొంగ పట్టాలపై చర్చకు సిద్ధం : ఖాజా

విశాలాంధ్ర, మచిలీపట్నం టౌన్ : ప్రభుత్వం పేదలకు ఇచ్చిన పట్టాలపై ఏ క్షణమైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని మైనార్టీ సెల్ నాయకుడు సయ్యద్ ఖాజా అన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నాయకులు కార్యాలయంలో ఒరిజినల్ పట్టాలు చూపుతున్నారు, ప్రజలకు మాత్రం దొంగ పట్టాలు పంచుతున్నారు. ఇది పచ్చి దగా, మోసం అని దీనిపై ఏ ఒక్క ప్రభుత్వ అధికారి తోనైనా చెప్పించే దమ్ము మీకు ఉందా? అని సవాల్ విసిరారు. పేర్ని నాని మాటలు విని ఈ దొంగ పట్టాలు తీసుకుని డబ్బు ఖర్చు పెట్టి ఇళ్ల నిర్మాణాలు చేపట్టి డబ్బు ఖర్చు పెడితే, భవిష్యత్తులో చట్టపరంగా, ఆర్థికంగా ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందని, మీ దగ్గర ఉన్న పట్టాలను తీసుకుని ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్న జాబితాలో సరిచూసుకొని ముందుకు వెళ్ళమని లబ్ధిదారులకు హితవుపలికారు. మెడికల్ కాలేజీ గురించి ప్రచారం చేస్తున్న నాని మూక, కాగ్ ఎత్తి చూపిన అవినీతి గురించి ఎందుకు మాట్లాడటం లేదు? దానిపై మాట్లాడే దమ్ము ధైర్యం ఈ వైసీపీ మూకకు ఉందా? అని సవాలు విసిరారు ఎన్నికల నోటిఫికేషన్ ముందు శంకుస్థాపనలు చేసుకుంటూ పోతే ప్రజలు వాస్తవాలను తెలుసుకొని రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పి తీరుతారు అని అన్నారు. అవినీతి చేసే మీరు మాట్లాడగాలేనిది, అభివృద్ధి చేసిన మేము మాట్లాడటానికి వెనకాడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ హాస్పిటల్ డైరెక్టర్ అబ్దుల్ అజీమ్, డివిజన్ ఇంచార్జ్ దిలీప్ పాల్గొన్నారు.

3న పల్స్ పోలియో విజయవంతం చేయాలి : జేసీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం: టాస్క్ ఫోర్స్ మీటింగ్ స్పందన హాల్లో జరిగినది. ఈ మీటింగ్ లో జాయింట్ కలెక్టర్ శ్రీమతి గీతాంజలి శర్మ మాట్లాడుతూ ఆదివారం మార్చి 3 వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయవలెనని, పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ అంటే ఐదు సంవత్సరాలు లోపు పిల్లలకు మామూలుగా వేసే పోలియో చుక్కలతో పాటు అదనంగా వేసి పల్స్ పోలియో వైరస్ ను వ్యాపించకుండా అడ్డుకోవచ్చును. అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదు ఏళ్ళు లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయిస్తేనే వ్యాధిని అరికట్టవచ్చును అని తెలియజేసినారు. వైద్య ఆరోగ్యశాఖ మరియు ఇతర శాఖలు అందరూ సమన్వయంతో పనిచేయవలెనని తెలియజేసినారు . ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఏ ,ప్రాజెక్ట్ డైరెక్టర్ ఐ సి డి ఎస్, మున్సిపల్ కమిషనర్ ,ఆల్ మున్సిపాలిటీ స్ ,డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జెడ్పి ,డిస్టిక్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, ఎస్సీ ఏపీ ట్రాన్స్కోర్ట్, డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్, ఐఎంఎ ,రీజినల్ మేనేజర్ ఆఫ్ ఏపీఎస్ఆర్టీసీ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జి. గీతాబాయి డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో జీరో టు ఫైవ్ ఇయర్స్ పిల్లలు 1,39180 మంది 150 ఉన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో డిపిఓ డిఈఓ డిఆర్డిఏ డి పి ఆర్ ఓ ఏపీ ట్రాన్స్కో శాఖల అధికారులు శ్రీమతి సువర్ణ పిడి ఐసిడిఎస్, పాల్గొన్నారు

స్పందన అర్జీలను వెంటనే పరిష్కరించాలి : జేసీ

స్వీకరించిన స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావుతో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి స్పందన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలకు పరిష్కారం కోరుతూ అధికారుల వద్దకు వచ్చిన అర్జీల విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని సూచించారు. పామర్రు మండలం, పామర్రు గ్రామంలోని గాంధీ నగర్ లో రామాలయం వద్ద గల పుల్లేరు కాలువ గట్టును కొంతమంది ఆక్రమించుకుని తమ పంట పొలాలకు సాగునీరు రానివ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందిన కొంత మంది రైతులు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ జి గీతాబాయి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమృత్ భారత్ స్టేషన్ల పునరాభివృద్ధి, శంకుస్థాపన

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్ : కృష్ణాజిల్లా మచిలీపట్నం రైల్వే స్టేషన్ లో అమృత్ భారత స్టేషన్ల శంకుస్థాపన, పునరాభివృద్ధి వేడుకలు ఘనంగా జరిగాయి. స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై దేశ గొప్పతనాన్ని చాటి చెప్పేలా చిన్నారులు చేసిన స్కిట్లు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా చేసిన 554 అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ వేడుకల ప్రత్యక్ష ప్రసారం ముగిసిన అనంతరం నేడు దేశ రైల్వే చరిత్రలో గొప్ప దినమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట గజేంద్ర అన్నారు. ఏడి ఎం. ప్రకాష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 554స్టేషన్ల పునరాబివృద్ధి,మరియు 15వందల రోడ్ ఓవర్ బ్రిడ్జి లు,అండర్ పాస్ ల శంకుస్థాపన, ప్రారంభోత్సవ, జాతికి అంకితం చేసే కార్యక్రమాలు ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా న భూతో న భవిష్యత్తు అన్న విధంగా ఎంతో ఘనంగా జరిగాయన్నారు. విజయవాడ డివిజన్ పరిధిలో 22 అండర్ పాస్ లు, పది స్టేషన్లు అమృత్ స్టేషన్లుగా అభివృద్ధి చెందుతాయని పునరాభివృద్ధికి రూ.28.6 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులకు, వ్యాసరచన డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్న విజేతలకు నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హాల్ టికెట్లు పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మార్చి 1వ తేదీ నుంచి జరిగే ఇంటర్మీడియట్ సంవత్సరం పరీక్షలకు సంబంధించిన విద్యార్థులు హాల్ టికెట్లను, పరీక్షల కోసం పెన్నులను, పెన్సిల్లు, రబ్బర్లతో పాటు పరీక్షలకు వినియోగించే అంశాలను మొవ్వ క్షేత్రయ్య జూనియర్ కళాశాలప్రిన్సిపాల్ సుధాకర్ (ఇంచార్జ్) అధ్యాపకులతో కలిసిఅందజేశారు. మొదటి సంవత్సరం 297 మంది జనరల్ మరియు వృత్తి విద్యా కోర్సువిద్యార్థులకు, రెండవ సంవత్సరం 230 మంది జనరల్ మరియు వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు కలిపి 527 మందికి పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ టి శ్రీనివాస్, గ్రంథాలయ పాలకులు సర్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు ఇంటర్ పరీక్ష పత్రాలు

మార్చి1వ తేదీ నుంచి జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన పత్రాలు సోమవారం కూచిపూడి పోలీస్ స్టేషన్ కు చేరాయి. స్టేషన్.కు చేరిన సెట్టు-2 పత్రాలను మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించే పరీక్షలకు సి.ఎస్. గా వ్యవహరిస్తున్న కే. మహేష్ బాబు(ఇంగ్లీష్ అధ్యాపకులు), డి.వో. ఏ. శ్రీనివాసరావు(పూర్తి విద్యాకోర్సుల అధ్యాపకులు. అవనిగడ్డ) ల పర్యవేక్షణలో ఎస్సై టి శ్రీనివాస్ భద్రపరిచారు.

పెడనలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పటిష్ఠ చర్యలు : సీఐ

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణ ప్రజలకు తీవ్రంగా వేధిస్తున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ప్రతిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు పెడన సీఐ కే. నాగేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం పెడన పట్టణంలోని ప్రధాన రహదారిలో పెడన ఎస్సై టి. సూర్య శ్రీనివాస్, ప్రత్యేక పోలీసు సిబ్బందితో కలిసి సీఐ నాగేంద్ర ప్రసాద్ ట్రాఫిక్ సమస్య నియంత్రణ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పెడన బస్టాండ్ సెంటర్ నుంచి బంగ్లా స్కూలు సెంటర్, గూడూరు రోడ్డు చౌరస్తా, బంటుమిల్లి రోడ్డు చౌరస్తా, ప్రధాన రహదారిలో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న దుకాణాల వద్దకు వెళ్లి వ్యాపారస్తులకు సీఐ పలు సూచనలు చేశారు. ప్రధాన రహదారిని ఆక్రమించుకుని వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న తోపుడు బండ్లు, ఇతర వ్యాపార సముదాయాలు రోడ్డు నుంచి ఐదు నుంచి పది అడుగులు వెనక్కు పెట్టుకుని వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకోవాలని సీఐ సూచించారు. ఈ సందర్భంగా పెడన సీఐ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారిలో ట్రాఫిక్ నియంత్రణకు పక్కా ప్రణాళికతో తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన రహదారిలో రద్దీ వేళల్లో అదనపు పోలీస్ సిబ్బంది ఏర్పాటుచేసి ట్రాఫిక్ జామ్ కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు . చిరు వ్యాపారస్తులతో పాటు, ఆటోవాలలు, ఇతర వాహన దారులు ప్రధాన రహదారి పై నిలిపి ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్సై వీర్రాజు, పెడన ఎస్సై 2 సత్యనారాయణ, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దళితుల సమాధుల స్థలం కాపాడాలి

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద రైలుపేటలో ఆక్రమణలకు గురౌతున్న దళితుల సమాధుల స్థలాన్ని కాపాడాలంటు సోమవారం దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్‌మెన్ పేటకు చెందిన దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు స్పందించకుంటే, శ్మశానంలో అక్రమాణలు తమే తొలగిస్తామని ఆందోళన చేశారు. వెంటనే అధికారులు ఆక్రమణలు తొలగిస్తేనే ఆందోళన విరమిస్తామన్నారు.

వర్ల రామయ్యకు పరామర్శ

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకుని విజయవాడ తన గృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాదిగ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు బొకినాల కృష్ణ సోమవారం పరామర్శించారు. ఈ ఈ సందర్భంగా ఆ సంఘం నేతలు దొప్పలపూడి ధనరాజ్, పసుమర్తి దినేష్, తదితరులు రామయ్యకు పుష్పగుచ్చం ఇచ్చి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

రైతు, కార్మిక వ్యతిరేక బీజేపీని ఓడించాలి

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : కుల, మత ప్రాం, భాష జాతీ విబేధాలను రెచ్చగొట్టి దేశాన్ని అధ్యక్షపాలన దిశగా మోడీ అమీత్‌షాల నాయత్వాన్న రాక్షస పాలన సాగిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని రానున్న సార్వత్రిక ఎన్నికలలో చిత్తుగా ఓడించి భారత రాజ్యాంగాన్ని లౌకిక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవలసిన అనివార్య పరిస్థితి ప్రజలకు ఎదురైందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్ కోటేశ్వరరావు తెలిపారు. ఢిల్లీ సరిహద్దులలో జరుగుతున్న వీరోచిత రైతాంగ పోరాటానికి సంఘీభావంగా ఎస్‌కేఎం కేఎంఎంతో పాటు 200కు పైగా రైతు సంఘాలు ఇచ్చిన పిలుపు మేర ఈ రోజు దేశ వ్యాప్తంగా జరుగుతున్న ట్రాక్టర్ ర్యాలీ ఉద్యమంలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం రెడ్డిగూడెం మండలంలో భారీ ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించడ జరిగింది. ఈ సందర్భంగా సీహెచ్ కోటేశ్వరరావు ట్రాక్టర్ ర్యాలీని ప్రారంభించి ప్రసంగించారు. మనదేశంలో పాపిస్టు పాలన సాగిస్తున్న మోడీ ప్రభుత్వం రైతుల, కార్మికుల సామాన్య ప్రజల, పేదల ప్రజల మహిళలు, యువజన విద్యార్థుల సమస్యలు ఏ మాత్రం పట్టించుకోకపోగా రాజ్యాంగ విలువలను సమూలంగా సమాధి చేసి రామనామజపంతో సనాతన సమనునాడ సిద్దంత బాటన సమాజాన్ని నడిపించే దిశలో నియంత వ్యవహరిస్తున్నారని ఈ ప్రమాదాన్ని సకాలంలో ఎదుర్కొవలసిన అనివార్యత ప్రజలపై పడిందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మోడీ ప్రభుత్వాన్ని చిత్తుచిత్తుగా ఓడించాలని కోటేశ్వరరావు విజ్ఞప్తి చేవారు. వ్యవసాయ కార్మిక, రైతు సంఘ నాయకలు అడపా సుబ్బారావు, పిన్నుబోయిన చిన నరసింహం, కాళంగి ముత్యాలు, పి బాలాజీ, రాంబాబు, పి వెంకటనారాయణ, డి వెంకయ్య, నాగేశ్వరరావు, ఏ. శివాజీ, కె. వెంకటేశ్వర రావు, గురవయ్య తదితరులు నాయకత్వం వహించారు.

ప్రపంచ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకించండి

విశాలాంధ్ర-నందిగామ: ఏపీ రైతు సంఘాల పిలుపులో భాగంగా స్థానిక రైతుపేట సిఆర్ భవన్ నుంచి పట్టణంలో బైక్ ఆటో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్వహించిన అనంతరం గాంధీ సెంటర్ జరిగిన బహిరంగ సభలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చుండూరు సుబ్బారావు మాట్లాడుతూ వాణిజ్య సంస్థ ప్రతిపాదనలు వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆహార భద్రత చట్టాన్ని నిర్వీర్యం చేయాలని రైతు కొనుగోలు కేంద్రాలని రద్దు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తుల కనీసం మద్దతు ధరను రద్దు చేయాలని, వివిధ దేశాల ప్రభుత్వాలని డబ్ల్యుటివో ఆదేశిస్తుందని అలాంటి ఆదేశాల్ని భారతదేశం వంటి వ్యవసాయం మీద ఆధారపడి నటువంటి దేశాలు తిరస్కరించాలని, కొన్ని రోజులుగా హర్యానాలో జరుగుతున్న రైతు ఉద్యమాల్లో ఐదుగురు రైతులు తమ ప్రాణాలను కోల్పోయారని అన్నారు. మన రాష్ట్రంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి రైతులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రమైన దమనకాండను కోన సాగి స్తూంటే నోరుమెదపకపోవటం బాధాకర మన్నారు. ఇప్పటికైనా రైతులపై కేంద్రం దమనకాండను ఖండించాలని, అధికార వైసిపికి, ప్రతిపక్ష టిడిపికి విజ్ఞప్తి చేశారు. లేదంటే రాబోయే ఎన్నికల్లో రైతు ఉద్యమం సెగతో నిరసన వ్యక్తంచేయని రాజకీయ పార్టీలకు రైతులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నందిగామ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కట్టచామంతి, మన్నేహనుమంతరావు, వీరయ్య, సాంబయ్య, నాగభూషణం, సీపీఎం నాయకులు చనుమోలు సైదులు, కాసిం, గోపాల్,పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు బోసుబొమ్మ సెంటర్‌లో ధర్నా

విశాలాంధ్ర-తిరువూరు: దేశ రాజధాని ఢిల్లీలో రైతులు 15 రోజుల నుంచి పెద్ద ఎత్తున ఆందోళన నిరవధికంగా చేస్తున్న నిరసనలకు మద్దతుగా సీపీఐ తిరువూరు నియోజకవర్గ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా తిరువూరు బోస్ బొమ్మ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు మద్దతు తెలుపుతున్న రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీ నేతలు మరియు సీపీఎం రైతు సంఘాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్ కే నాగుల్‌మీరా మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఢిల్లీలో రైతులపై హత్య చర్యలు రైతులపై విచక్షణ రహితంగా లాఠీలతో కొట్టడం రప్పర బుల్లెట్లతో కాల్చడం చర్యలకు పాల్పడుతున్న వాళ్లని ప్రోత్సహిస్తున్న బిజెపి ప్రభుత్వం వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని అన్నారు. నిరసన సమయంలో మరణించిన యువ రైతు శుభకరణ్(27) కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ మాట్లాడుతూ 2021లో 200 రైతు సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో రైతు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని చేసిన ఉద్యమానికి బిజెపి ప్రభుత్వంతలవగ్గి మూడు నల్ల వ్యవసాయ కార్మిక చట్టాలను రద్దు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎస్‌కే సుభాని, సీపీఐ రైతు సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు పల్లిపాటి శ్రీనివాసురావు, బి ప్రకాష్‌రావు, పిడపర్తి లక్ష్మీకుమారి, ఉప్పలపాటి లక్ష్మీ దాసు, ఏ జీవన్‌బాబు, వేములపల్లి అనురాధ, టి విజయలక్ష్మి, ఆర్ శ్రీనివాసరావు, రాధాకృష్ణ, సీపీఎం నాయకులు ఎస్ నాగేశ్వర్‌రెడ్డి, ఎస్ వెంకటేశ్వర్లు, ఎస్ వి భద్రం, ఆకుల రవి మరియు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

తోటమూలలో నిరసన

విశాలాంధ్ర-గంపలగూడెం : ఏపీ రైతు సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో ప్రపంచ వాణిజ్య సంస్థ ప్రవేశపెట్టిన ప్రతిపాదనలను నిరసిస్తూ నిరసన . ఏపీ రైతు సంఘాల ప్రపంచ వాణిజ్య సంస్థ దోహా నగరంలో సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో వాణిజ్య సంస్థ ప్రతిపాదనలను నిరసిస్తూ రైతులు నిరసన ప్రదర్శనలు సోమవారం నాడు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షులు తూము కృష్ణయ్య మాట్లాడుతూ వాణిజ్య సంస్థ ప్రతిపాదనలు వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని విమర్శించారు. ఆహార భద్రత చట్టాన్ని నిర్వీర్యంచేయాలని ఈ ప్రతిపాదనలు సూచిస్తున్నాయని దుయ్యబట్టారు. రైతు కొనుగోలు కేంద్రాలని రద్దు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తుల కనీసం మద్దతు ధరను రద్దు చేయాలని, వివిధ దేశాల లిప్రభుత్వాలని డబ్ల్యుటివోలి ఆదేశిస్తుందని అలాంటి ఆదేశాల్ని భారతదేశం లాంటి వ్యవసాయం మీద ఆధారపడినటువంటి దేశాలను తిరస్కరించాలని పిలుపునిచ్చారు. గత కొన్ని రోజులుగా హర్యానాలో జరుగుతున్న రైతు ఉద్యమాల్లో ఐదుగురు రైతులు తమ ప్రాణాలను కోల్పోయారని, దీనికి కారణమైనటువంటి హర్యానా ప్రభుత్వంపై కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంజాబ్ సరిహద్దులో ఈ ఘాతకానికి పాల్పడిన కేంద్ర బలగాలు, రాష్ట్ర బలగాలకు ఆదేశాలు జారీ చేసిన హర్యానా ముఖ్యమంత్రిపైనా, హర్యానా హోంమంత్రి పైన, కేంద్ర హెూంమంత్రి పైన కేసులు నమోదు చేయాలని పంజాబ్ ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి రైతులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రమైన దమనకాండను కోనసాగిస్తూంటే నోరు మెదకపోవటం బాధాకరమన్నారు. ఇప్పటికైనా రైతులపై కేంద్రం అనుసరిస్తున్న దమనకాండను ఖండించాలని అధికార వైసిపికి, ప్రతిపక్ష టిడిపికి రైతు సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. లేదంటే రాబోయే ఎన్నికల్లో రైతు ఉద్యమం సెగతో నిరసన వ్యక్తం చేయని రాజకీయ పార్టీలకు రైతులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పై అంశాలపై దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలకు ఏపి రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. దానిలో భాగంగా ఆంధ్ర రాష్ట్రంలో మండల కేంద్రంలో రైతు సంఘాలు, ఇతర ప్రజా సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. సోమనాథ్ ని కమిషన్ అమల పరచాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు ఉద్యమంలో మృతి చెందిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘంలా నాయకులు మద్ది రెడ్డి. వెంకట్ రెడ్డి, జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షులు తూము .కృష్ణయ్య, గువ్వల .సీతారామిరెడ్డి, తిరువూరు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ఉన్నం . సాంబయ్య, మోదుగు. లక్ష్మయ్య, తమ్మారపు. ఆదినారాయణ,జానపాటి. వెంకటేశ్వరావు, దివ్వల. నాగేశ్వరావు, మీసాల. గోపాలరావు, గౌరరాజు. రామకృష్ణ, నాళ్ల .చిన్న సత్యంబాబు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

డబ్ల్యూటీవో ఒప్పందాలను వ్యతిరేకించండి

విశాలాంధ్ర-ఏ కొండూరు : వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్న భారత రైతాంగానికి డబ్ల్యుటివో ఒప్పందాలు పెద్ద అవరోధంగా మారాయని పాలకులు ఒప్పందాలను అమలు చేయటానికి పూనుకున్నారని వెంటనే ఒప్పందం ఉపసంహరించుకోవాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి మేకల డేవిడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు. రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపులో భాగంగా సోమవారం ఇబ్రహీంపట్నం టు జగదల్పూర్ జాతీయ రహదారి(35)పై చీమలపాడు మెయిన్ సెంటర్లో రైతు. కౌలు రైతు సంఘాలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ రైతు పండించిన పట్టుకు కనీసం గిట్టుబాటు ధర కల్పించాలని రైతులను కౌలు రైతులను ఆదుకోవాలంటే పంటల బీమా పథకం అమలు చేసి బ్యాంకు బకాయిలు రద్దు చేయాలని కొత్తగా బ్యాంకు రుణాలు అందించాలని అన్నారు. రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతాంగం మీద చిత్తశుద్ధి లేదని రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం చెందారని రైతు లేనిదే రాజ్యం లేదని ఊకదంపుడు ఉపన్యాసాలతో కాలయాపన చేస్తూ రైతాంగాన్ని అప్పుల ఊబిలో ముంచుతున్నారని రైతులను కౌలు రైతులను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్ల సురేష్. వ్యవసాయ కార్యదర్శి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి ఆనందరావు కౌలు రైతుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు ముచ్చింతల వెంకటేశ్వరరావు సిఐటియు మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు. షేక్ కరిముల్లా. సర్వి సోములు. ఏఐటీయూసీ నాయకులు గడ్డాటి జోజి బాబు. సోమ మోహనరావు పంబి మోహనరావు.కుప్పాల తిరుపతయ్య.కొలిక పోగు కృష్ణ. పంబి వెంకటేశ్వరరావు. గవ్వల పల్లి నారాయణ. మాతారపు వెంకటేశ్వరరావు. రాధాకృష్ణ. పంబి చిన్న తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

సంక్షేమ బోర్డులో నగదు జమ చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ:భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులోని కార్మికుల దాచుకున్న డబ్బులను దారిమళ్లించి నవరత్న పథకాలకు వాడుకున్న డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి సంక్షేమబోర్డులో జమ చేయాలని ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ ఈ నెల 29వ తేదిన నిర్వహించే ధర్నాకు సమాయత్తంగా సోమవారం హనుమాన్‌పేటలో కార్నర్ మీటంగ్ జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇంటికో నలుగురు కార్మికుల పనిచేస్తుంటే నలుగురు ప్రమాదవశాత్తు మరణించిన బోర్డు నుండి ఆ నలుగురికి కూడా బీమా డబ్బులు అందేవన్నారు. ఇప్పుడు నవరత్నాలలో కుటుంబానికి ఒక్కరికి మాత్రమే అంటున్నారని ఈ అంశాన్ని కార్మికులు గమనించాలని కోరారు. యూనియన్ నగర డిప్యూటీ కార్యదర్శి సీహెచ్‌వీ రమణ మాట్లాడుతూ సంక్షేమ బోర్డు గరించి చర్చిస్తున్న ప్రతిసారి నవరత్న పథకాలలో ఇస్తున్నాం అంటూ ప్రభుత్వం దాటవేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకం అన్ని రాష్ట్రాలలో అమలు జరుగుతుంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం మొండి చేయి చూపుతున్నారని పేర్కొన్నారు. సంక్షేమ బోర్డును సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29వ గురువారం ధర్నా చౌక్ లో జరిగే ధర్నాకు కార్మికులందరూ కదలి రావాలని పిలుపునిచ్చారు. చిట్టినగర్ సెంటర్ ఆర్‌ఐ జాన్ వీధిలలో కూడా జరిగిన కార్నర్ సమావేశాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చీర్ల రామస్వామి, ఆర్.ప్రభుదాసు, ఎస్కే.అమీర్, జి.ప్రకాష్, జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉదాస్‌కు ప్రజానాట్య మండలి సంతాపం

విశాలాంధ్ర-విజయవాడ: అనారోగ్యంలో చికిత్స పొందుతూ కన్నుమూసిన బాలివుడ్ గాయకులు గజల్ మాస్ట్రో పంకజ్ ఉదాస్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి విజయవాడ సమితి సోమవారం ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం ప్రకటించింది. ఈ మేరకు ప్రజానాట్య మండలి నగర ఇన్‌చార్జ్ లంక దుర్గారావు, గౌరవాధ్యక్షులు కేవీ భాస్కరరావు, అధ్యక్షులు ఎస్‌కే నజీర్, కార్యదర్శి డి.సూరిబాబు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఎన్నో సూపర్ హిట్ పాటలు, ఎన్నెన్నో మనసు హత్తుకునే హిందీ, ఉర్దూ గజల్స్‌తో శ్రోతల్ని ఉర్రూతలూగించారని కొనియాడారు. 'చిట్టీ ఆయి హై' గజల్ ఎవర్ గ్రీన్ అన్నారు. మొహరాలో పాడిన ' నా కజిరె కి ధర్', బాజీగర్‌లో పాడిన 'చుప్ నా భీ నహీ ఆతా' వంటి అనేక గీతాలు ఎప్పటికీ ప్రజల మదిలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. చారిటీ సంస్థను ఏర్పాటు చేసి అనాథలను ఆదుకున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పంకజ్ ఉదాస్‌కు పద్మశ్రీ పురస్కారంలో గౌరవించిందన్నారు. పంకజ్ ఉదాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రతిపాదనలు ఎన్నికల సంఘానికి : కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వచ్చే సాధారణ ఎన్నికలకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలను రూపొందించి ఎన్నికల సంఘానికి సమర్పించటం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు రాజకీయ పార్టీల ప్రతినిదులకు వివరించారు. రానున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో నిర్వహించనున్న ఎన్నికల ప్రక్రియ, తుది ఓటర్ల జాబితాపై వివిధ వార్తా పత్రికల్లో వచ్చిన ప్రతికూల వార్తలపై కలెక్టర్ సోమవారం రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలను అత్యంత సమర్ధవంతంగా, పారదర్శకంగా, నిష్పక్ష పాతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవటంతో పాటు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించి ఎన్నికల సంఘానికి సమర్పించినట్లు తెలిపారు. తిరువూరు నియోజక వర్గానికి తిరువూరులోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్, రిషెప్షన్, ఇంటర్ స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి అనంతరం వాటిని ఇబ్రహీంపట్నం జూపూడిలోని నోవా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించి అదే కళాశాలలో కౌంటింగ్ కేంద్రం ప్రతిపాదించటం జరిగిందని తెలిపారు. విజయవాడ పశ్చిమ నియోజక వర్గానికి గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్, ఇబ్రహీంపట్నం జూపూడిలోని నోవా ఇంజనీరింగ్ కళాశాలలో రిసెప్షన్ సెంటర్ స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సెంట్రల్ నియోజక వర్గానికి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్ సెంఒటర్, తూర్పు నియోజక వర్గానికి పటమటలోని ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్‌లో డిస్ట్రీబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేయటంతో పాటు ఇబ్రహీంపట్నం జూపూడిలోని నోవా ఇంజనీరింగ్ కళాశాలలో రిసెప్షన్ సెంటర్ స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుది ఓటర్ల జాబితా ప్రచురించిన నాటి నుంచి ఇప్పటి వరకు జిల్లాలోని 7 నియోజక వర్గాలకు సంబంధించి వివిధ వార్తా పత్రికల్లో వచ్చిన ప్రతి కూల వార్తలను విచారించి పరిష్కరించి నివేదికలను రాజకీయ పార్టీల ప్రతినిదులకు పంపటం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో టీడీపీ నుంచి రామయ్య, బీజేపీ నుంచి శ్రీహరి, ఆప్ నుంచి పరమేశ్వరరావు, సీపీఎం నుంచి డీవీ.కృష్ణ, బీఎస్‌పీ నుంచి వినోద్‌కుమార్ ప్రతినిదులు, అధికారులు నాగలక్ష్మి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో అరాచకత్వం, విధ్వంసం

విశాలాంధ్ర-విజయవాడ: అభివృద్ధిని తాము ఆహ్వానిస్తామని అభివృద్ధి పేరుతో అరాచకత్వం... విధ్వంసం సరైనది కాదని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీహెచ్ బాబూరావులు విమర్శించారు. సింగ్‌నగర్‌లోని అభివృద్ధి చేసిన ముస్లిం ఖబరస్తాన్‌ను సోమవారం విపక్షాల సీపీఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖబరస్థాన్లోని సమాధులను తొక్కుకుంటూ డోజర్లు ద్వారా మట్టితో పుచ్చడం సరైనది కాదన్నారు. మత విశ్వాసాలను గౌరవిస్తూ అందరితో సంప్రదించి చెయ్యాల్సి ఉందన్నారు. డోజర్లతో మట్టి వేయలేదు. వేసినట్టు నిరూపిస్తే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తా అన్నటువంటి రుహుల్ల , ప్రత్యక్షంగా కనబడుతున్న వీడియోలను చూసి కాదంటావా? నిలదీశారు. ఎన్నికలు వచ్చినప్పుడు అభివృద్ధి గుర్తొస్తుందా ? ఐదేళ్లగా కార్పొరేషన్ కానీ ప్రభుత్వానికి గాని గుర్తులేదా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో లబ్ధి పొందాలనే దృష్టితో హడావిడిగా చేసిన ఈ చర్య ముస్లిం ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా చేయటం సరికాదన్నారు. నగరపాల సంస్థ అధికారులు వైసీపీ ప్రజా ప్రతినిధులు చెప్పిన దానికి దూ.. దూ..బసవన్నల్లాగా తల ఊపటం శోచనీయం అన్నారు. బీజేపీ, నరేంద్ర మోదీతో అంటగాగే వైసీపీ, టీడీపీలకు ముస్లిం మైనార్టీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. నేడు నరేంద్ర మోదీ మతాల మధ్య చిచ్చుపెడుతుంటే దాన్ని కవర్ చేసుకునేందుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతిచ్చే వైసీపీ, టీడీపీలు, ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికల ముందు మత విశ్వాసాలను అడ్డుపెట్టుకొని లబ్ధి పొందాలను కోవటం వైసీపీకి పరిపాటి అయిందన్నారు. మున్సిపల్ ఎన్నికల ముందు పాతబస్తీలోని కుమ్మరపాలెం సెంటర్లో హిందూ స్మశాన వాటికలో కూడా ఇలాగే చేశారని గుర్తు చేశారు. విశ్వాసాలను దెబ్బతీసే విధంగా పనులు చేసిన వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్,ఆమ్ ఆద్మీ, నాయకుల చేసిన పరిశీలన పర్యటనలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరావు, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, నాయకులు భూపతి రమణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ ఆస్తులను పరిరక్షించాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నగరపాలక సంస్థ పరిధిలోని ఉన్న భూములను పరిరక్షించవలసిన బాధ్యత అధికారులపై ఉందని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. విజయవాడ 43వ డివిజన్ ఊర్మిళా నగర్ లోని వాటర్ ట్యాంక్ వద్ద వున్నా సుమారు మారు రెండు ఎకరాల ఖాళీ స్థలంను కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ విషయం గతంలో నగరపాలక సంస్థ కమిషనర్ కూడా తెలియజేసినప్పటికీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. గతంలో ఈ స్థలంలో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేయటం జరిగిందన్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే ఈ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొంతమంది ప్రయత్నిస్తుండగా అధికార పక్షం వారు ఉండటం వలన వారి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని తెలిపారు. పేద ప్రజలు నివాసించే ఈ ప్రాంతంలో హాస్పటల్ నిర్మాణం ఎంతైనా ఉందని, హాస్పిటల్ నిర్మాణం చేయగా మిగిలిన స్థలంలో కళ్యాణమండపం నిర్మాణం చేయటం వలన పేద ప్రజలకు మరింత ఉపయోగంగా ఉంటుందన్నారు. కబ్జాకి గురవుతున్న స్థలాన్ని కోటేశ్వరావు స్థానికలతో పరిశీలించారు, నగర పాలక సంస్థ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి స్థలం కబ్జా కాకుండా చుట్టూ ఫెన్సింగ్ వేసి తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అర్బన్ హెల్త్ సెంటర్, కళ్యాణ మండపాల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు.

గుబాళించిన సినీ స్వర సుమ సౌరభం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : రమణ కల్చరల్ ఆర్ట్స్, గణేశ్ సేవా సమితి, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి ఆద్యంతం సినీ స్వర సుమాల గుబాళింపుతో అలరారింది. రమణ కల్చరల్ ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాంతి రమణారావు పర్యవేక్షణలో కావూరి బాబ్జికి శ్రద్ధాంజలి ఘటిస్తూ కార్యక్రమం జరిగింది. అనంతరం బాబ్జిని స్మరించుకుంటూ అన్నదాన వితరణ కూడా జరిగింది. డేవిడ్ రాజు వ్యాఖ్యాతగా వ్యవహరించగా గాయనీ గాయకులుగా మీనాకుమారి, అమలారాణి, రత్నకుమారి, రమణ పాత్రో, శాంతమూర్తి, శివశర్మ, ఒమ్మి రామశంకర్, జి ఉమామహేశ్ తదితరులు చంద్రుని మించి అందమొలికించు, కళ్ళలో పెళ్ళి పందిరి, పచ్చగడ్డి కోసేటి పడుచు, చిటపట చినుకులు పడుతూ ఉంటే, ఖుషి ఖుషీగా నవ్వుతూ, కల కానిది విలువైనది బ్రతుకు, పూవై విరిసిన పున్నమి, వలపు వలే తీయగా వంటి ఇత్యాది ఆణిముత్యాలైన పాటలను శ్రావ్యతతో భావ రసభరితంగా పాడి శ్రోతల హర్షధ్వానాలందుకున్నారు. వీరికి కీ బోర్డుతో రవి, ప్యాడ్స్ తో నవీన్, జాజ్ తో రామకుమార్, మువ్వలతో రామమోహన్ లు నిండుగా సహకరించారు. వేదికపై శ్యాం ప్రసాద్, ఆదిరాల జయప్రభు, పి శ్రీనివాసరావు, జోషి, తటవర్తి సూర్యనారాయణ, బొగ్గరపు వెంకట సత్యనారాయణ, కొప్పరపు వెంకట బలరామకృష్ణమూర్తి, జ్ఞాన కిషోర్, వై శ్రీనివాసు, జి ఝాన్సీ, ప్రసూన రామన్, బివి వీరభద్రరావు, కె శ్రీనివాస్, శ్రీరాములు తదితరులు అతిథులుగా పాల్గొని కళాకారులను అభినందిస్తూ భాషా వికాసానికి, సంస్కృతి పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అంటూ నిర్వహించిన సంస్థను శ్లాఘిస్తూ ప్రసంగించారు.

పాము కాటుతో మహిళ మృతి

విశాలాంధ్ర-వత్సవాయి: నిద్రిస్తున్న మహిళ కు పాము కాటుకు గురై మృతి చెందిన సంఘటన దబ్బాకుపల్లిలో చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన మల్లెబోయిన పిచ్చమ్మ (54) నిద్రిస్తున్న సమయంలో తనకేదో కాటు వేసినట్లుగా అనిపించడంతో హుటా హుటిన సోమవారం తెల్లవారుజామున వత్సవాయి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళగా అప్పటికే పరిస్థితి విషమించడంతో వైద్యాధికారిని సుష్మ ప్రియదర్శిని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి సిఫార్సు చేయగా మార్గమధ్యం లోనే మృత్యువాత చెందినట్లుగా బంధువులు తెలిపారు స్థానికులు మృతురాలి ఇంటి వద్ద పరిశీలించగా త్రాచుపాము కనిపించడంతో ఆ పాముని చంపేశారు.

రోడ్డుప్రమాదంలో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలం కొండపర్వ వద్ద సోమవారం జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రగాయాలకు గురయ్యారు. ఎ.కొండూరు మండలం కుమ్మరికుంట్ల తండాకు చెందిన యువకుడు ద్విచక్రవాహనంపై విస్సన్నపేట వైపు వస్తుండగా, ప్రమాదం సంభవించింది. విస్సన్నపేట నుంచి విజయవాడకు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొనటంతో అతను గాయపడ్డారు. స్థానికులు వైద్యసేవల నిమిత్తం విస్సన్నపేట తరలించగా, పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

లారీ ఢీకొని విగ్రహాలు ధ్వంసం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట ప్రధాన కూడలిలో ఉన్న విగ్రహాలను సోమవారం లారీ ఢీకొనటంతో ధ్వంసమయ్యాయి. ప్రధాన రహదారి మీదుగా కట్టెపుల్లల లోడుతో వెళుతున్న లారీ అదుపు తప్పి విగ్రహాలపైకి దూసుకెళ్లగా, ఇందిరాగాంధీ విగ్రహం పూర్తిగా ధ్వంసమైంది. మహాత్మాగాంధీ, రాజీవ్‌గాంధీల విగ్రహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. విస్సన్నపేట పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కృష్ణాజిల్లా నూతన సభ్యుల ఎన్నుకోవడానికి సోమవారం గాంధీ నగర్ లోని చాంబర్ ఆఫ్ కామర్స్ లో సమావేశం నిర్వహించారు ఈ సభకు ఏపీ ఎఫ్.సి.సి.ఐ ప్రెసిడెంట్ ఒక్కలగడ్డ భాస్కరరావు అధ్యక్షత వహించారు.అనంతరం కృష్ణా జిల్లా అధ్యక్షులుగా మద్దుల గిరీష్,కార్యదర్శిగా కొక్కు అనిల్ కుమార్ మరో 10 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఏపీ.ఎఫ్.సి సి.ఐ ప్రధాన కార్యదర్శి పి.ఎస్.ఎల్.ఎన్. వరప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ వంకాయల రామకృష్ణ,బొప్పూడి రామకృష్ణ,జిల్లాలోని వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, నిర్వహణ నిమిత్తం సూర్యారావుపేట సెక్షన్, మాచవరం సబ్ స్టేషన్, 11కేవీ దాసాంజనేయ ఫీడర్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 8 నుంచి 10.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీసీపీడీసీయల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బీవీ.సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరా నిలుపు ప్రదేశాలు : మాచవరం బీఆర్‌టీఎస్ రోడ్, కాన్సర్ హాస్పిటల్ ఏరియా, ఏలూరు రోడ్, నార్లవారివీధి, కుటుంబరావు వీధి, బుల్లెమ్మ వీధి, కాటూరివారి వీధి, దానయ్య వీధి, పోతినేని వారి వీధి, అక్కుళ్ల తాతయ్య వీధి, దుగ్గిరాల బలరామ కృష్ణయ్య వీధి, మాచవరం రైవస్ కాలువ కట్ట ఏరియా, పడవలరేవు, బీఆర్‌టీఎస్ రోడ్ నుండి మాచవరం ఆంజనేయ స్వామి గుడి మధ్య ఉన్న ఏలూరు రోడ్ వైపు ఏరియాలలో విద్యుత్ సరఫరా ఆపబడునని పేర్కొన్నారు. ఆ ఏరియాలలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఏపీఎస్ఎస్డీసీతో జీయువీఐ భాగస్వామ్యం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): హెచ్.సి.ఎల్. గ్రూప్ ఎడ్‌టెక్ కంపెనీ జియువిఐ, ఉచిత పైథాన్, టెక్ కోర్సులను, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో, తెలుగులో అందించడానికి ఒక ప్రకటన చేసింది. అమూల్యమైన శిక్షణావకాశాలతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విప్లవాత్మకంగా మార్చే లక్ష్యంతో, ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్యార్థులకు ప్రాంతీయ భాషా నైపుణ్యం అవకాశాలతో సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సహకారం ఆంధ్ర ప్రదేశ్ కళాశాల విద్యార్థులకు ఉచిత పైథాన్ కోర్సుతో సహా పరిశ్రమ సంబంధిత శిక్షణను అందిస్తుంది. నేటి ఉద్యోగ విపణిలో వారి పోటీతత్వాన్ని పెంచుతుంది. విద్యార్థులు కనీస రుసుముతో ధృవీకరణ పత్రాలను కూడా పొందవచ్చు, వారి ఆధారాలను, ఉపాధిని మరింత పెంచుకోవచ్చు.

ఆల్ఫా 93 సోనీ ఇండియా విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రపంచంలోనే మొట్టమొదటి 1 ఫుల్-ఫ్రేమ్ గ్లోబల్ షట్టర్ ఇమేజ్ సెన్సార్‌తో కూడిన సరికొత్త ఆల్ఫా 9 3 కెమెరాను సోనీ ఇండియా విడుదల చేసింది. ఆకట్టుకునే కొత్త గ్లోబల్ షట్టర్ ఫుల్-ఫ్రేమ్ ఇమేజ్ సెన్సార్ ఎటువంటి వక్రీకరణ లేదా కెమెరా బ్లాక్‌అవుట్ లేకుండా 120 ఎఫ్‌పిఎస్ వరకు బర్స్ట్ స్పీడ్‌తో షూట్ చేయడానికి కెమెరాను అనుమతిస్తుంది. ఇప్పటి వరకు సోనీ యొక్క అత్యంత అధునాతన ఎఎఫ్ సిస్టమ్‌తో ఈ వినూత్న సెన్సార్‌ను కలపడం ద్వారా, సెకనుకు 120 సార్లు ఎఎఫ్ లేదా ఏఈ ఫోకస్ కాలిక్యులేషన్స్ తో ఏఐ ఆటో ఫోకస్.. అలాగే అన్ని రకాల షూటింగ్ వేగాలతో ఫ్లాష్‌ని సమకాలీకరించగల సామర్థ్యం, ఆల్ఫా 9 3 ఒక ఆ నిర్ణయాత్మక క్షణాన్ని సంగ్రహించడానికి ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్‌లకు కొత్త అవకాశాలు అందిస్తుంది.

సెలబ్రిటీ వాయిస్ ఫీచర్ కోసం మహేశ్ బాబును రంగంలో దించిన ఫోన్‌పే

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): టాలీవుడ్ సూపర్‌స్టార్, నటుడు, మహేష్ బాబుతో కలిసి తన స్మార్ట్ స్పీకర్లలో మొట్టమొదటిసారిగా సెలబ్రిటీ వాయిస్ ఫీచర్‌ను ప్రారంభించినట్లు ఫోన్‌పే ప్రకటించింది. ఈ కొత్త ఫీచర్ భారతదేశం నలుమూలలా తెలుగు, ఇంగ్లీష్ రెండు భాషల్లోనూ ఆంధ్రప్రదేశ్ సినీ పరిశ్రమలో సుప్రసిద్ధ నటుడుగా వెలుగొందుతున్న మహేష్ బాబు యొక్క విభిన్న స్వరంలో కస్టమర్ పేమెంట్లను ధృవీకరించడానికి ఫోన్‌పే స్మార్ట్‌స్పీకర్‌లను అనుమతిస్తుంది. ఈ కొత్త, విలక్షణమైన ఆఫర్‌పై ఈ కొత్త, విలక్షణమైన ఆఫర్‌పై ఫోన్‌పే మర్చంట్ బిజినెస్ విభాగం చీఫ్ బిజినెస్ ఆఫీసర్ యువరాజ్ సింగ్ షెకావత్ మాట్లాడుతూ, "పేమెంట్ ధృవీకరణ కోసం ఒక్కొక్క ప్రాంతం దాని ప్రత్యేక భాషా అవసరాలను కలిగి ఉంది. వివిధ ప్రఖ్యాత సెలబ్రిటీలతో భాగస్వామ్యాలు ఏర్పరచుకోవడం ద్వారా, మేము మా మర్చంట్ల యొక్క అటువంటి విభిన్న అవసరాలను సృజనాత్మక మార్గంలో అందించడానికి మేము మా సేవలను కొత్త పుంతలు తొక్కిస్తున్నాము. ఇది మర్చంట్లు, కస్టమర్ల మధ్య స్మార్ట్‌స్పీకర్ ఆకర్షణను పెంచడంతోపాటు మా పరికరాలను సమర్థవంతంగా ఉపయోగించేలా చూస్తుంది." అని అన్నారు.

ఖేలో ఇండియా ఎన్టీపిసి విజయవాడ సిటీ లెవల్ ఓపెన్ ఆర్చరీ టోర్నమెంట్

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్: ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, యన్టిపిసి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ ఉమ్మడి కృష్ణాజిల్లా ఆర్చరీ అసోసియేషన్, చెరుకూరి ఓల్గా ఆర్చరీ అకాడమీలు సంయుక్తంగా ఖేలో ఇండియా ఎన్టీపిసి విజయవాడ సిటీ లెవల్ ఓపెన్ ఆర్చరీ టోర్నమెంట్ ను నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, చెరుకూరు వోల్గా ఆర్చరీ అసోసియేషన్ చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ తెలిపారు. ఈనెల 28వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు టోర్నీ నిర్వహిస్తామన్నారు ఈ టోర్నమెంట్కు కృష్ణాజిల్లాలోని ఇండియన్ రౌండ్, రికర్వ్, కాంపౌండ్ ఆర్చర్లందరూ పాల్గొనవచ్చన్నారు. ఈ టోర్నమెంట్ అండర్-9, అండర్-14, సబ్-జూనియర్, జూనియర్, సీనియర్ ఏజ్ గ్రూపులలో ఇండియన్ రౌండ్, రికర్వ్, కాంపౌండ్ విభాగాలు నిర్వహించబడునన్నారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనేవారు 28వ తేది ఉదయం 7 గంటలకు వి.యమ్.సి. ఓల్గా ఆర్చరీ ఫీల్డ్, విజయలక్ష్మి కాలనీ, విజయవాడ నందు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు 2 మరియు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్తో హాజరు కావాలన్నరు. కెలో ఇండియా యన్ టిపిస్ విజయవాడ సిటీ లెవల్ ఓపెన్ ఆర్చరీ టోర్నమెంట్లో పాల్గొనే ఆర్చర్లు తప్పనిసరిగా కృష్ణాజిల్లా ఆర్చరీ అసోసియేషన్లో తప్పక రిజిష్టర్ కావలనన్నారు. రిజిష్టర్ కాని ఆర్చర్లు ఈ టోర్నమెంట్నందు అనుమతించబడరని, ఈ టోర్నమెంట్నందు పాల్గొనే ఆర్చర్లు ఏదో ఒక ఏజ్ గ్రూపు నందు మాత్రమే పాల్గొనవలెను.

బాబు సభకు భారీగా తరలిరండి

విశాలాంధ్ర-పెడన: ఈనెల 28వ తారీకు అనగా బుధవారం తాడేపల్లిగూడెంలో జరగబోయే టిడిపి జనసేన ఉమ్మడి పార్టీల భారీ బహిరంగ సభకు పెడన నియోజకవర్గం నుండి భారీగా కార్యకర్తలు నాయకులు తరలిరావాలని నియోజకవర్గ సమన్వయకర్త పంచకర్ల సురేష్ కోరారు .ఈ మేరకు టిడిపి కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచకర్ల మాట్లాడుతూ తమ పార్టీ అధిష్ఠానం మేరకు ఎటువంటి నిర్ణయం తీసుకున్న కట్టుబడి కాగిత కృష్ణ ప్రసాద్ విజయానికి కృషి చేస్తామని తెలిపారు .అంతేగాక అతి భారీ మెజారిటీతో కృష్ణ ప్రసాద్ గెలుపు ఖాయమని తెలిపారు. రాష్ట్రం నుండి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తరిమికొట్టే వరకు ఉమ్మడి పార్టీల తరపున పని చేస్తామని హామీ ఇచ్చారు .తమ పార్టీ అధిష్ఠానం ఎటువంటి నిర్ణయం తీసుకున్న కట్టుబడి పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

విటోపియా-2024 వార్షిక క్రీడల సాంస్కృతిక ఉత్సవం

విశాలాంధ్ర-విజయవాడ: విటోపియా 2024 వార్షిక క్రీడల సాంస్కృతిక ఉత్సవం విఐటి-ఏపి విశ్వ విద్యాలయంలో రెండవ రోజు ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విలు విద్యలో అర్జున అవార్డు గ్రహీత వెన్నం జ్యోతి సురేఖ ముఖ్య అతిథిగా హాజరై వివిధ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు అందరు ఒక లక్ష్యాన్ని పెట్టుకొని లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేస్తే సాధించలేనిది ఏది లేదన్నారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డా. ఎస్‌వీ కోటా రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రోత్సహించేందుకు విశ్వవిద్యాలయం అందిస్తున్న సహకారాన్ని తెలియజేశారు. విద్య, పరిశోధన రంగాలలో విఐటి-ఏపి విశ్వ విద్యాలయ ప్రగతి గురించి వివరించారు. సమయ్ రైనా స్టాండప్ కామెడీ అందరిని అలరించింది. సాయంత్రం జరిగిన ప్రొ-షో లో జోనిత గాంధీ బ్యాండ్, సలీమ్ అండ్ సులేమాన్ బ్యాండ్, డిజె ప్రోగ్రెసివ్ బ్రదర్స్ బ్యాండ్ ల సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విఐటి-ఏపి విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డా॥ఎ కోటా రెడ్డి , విఐటి-ఏపి విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డా ఎ॥ జగదీష్ చంద్ర ముదిగంటి , విటోపియా కన్వీనర్ డా. సుధాకర్ ఇలంగో, విటోపియా స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డా. ఖాదీర్ పాషా , విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక ఆహ్వానితులు, అతిథులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ముందుడాలి

విశాలాంధ్ర-గుడివాడ : అర్యవైశ్యులు అన్ని రంగలలోను ముందుడాలని మాజీ ఎమ్మెల్యేలు రావి వెంకటేశ్వరరావ, శ్రీరామ్‌తాతయ్య, గుడివాడ టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాములు అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక రాజేంద్రనగర్‌లోని జీవీపూర్ణ చంద్రరావు కమ్యూనిటీ హాల్లో ఆర్యవైశ్య సంఘీయుల ఆత్మీయ సమ్మేళనం టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్ మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు రావి వెంకటేశ్వరరావు, శ్రీరామ్ తాతయ్య, గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము,వైశ్య సంఘాల పెద్దలు మాట్లాడుతూ విద్యావంతులు కాని వారి చట్టసభల్లోకి వెళ్తే ఎలా ఉంటుందో ప్రత్యక్ష ఉదాహరణ గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. ఇకనైనా గుడివాడ ప్రజలు విద్యావంతుడైన వెనిగండ్ల రాముని ఎన్నుకొని అభివృద్ధిని సాధించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాసరావు, ఆర్యవైశ్య సంఘ రాష్ట్ర నాయకులు ఐలూరి లక్ష్మయ్య, మచిలీపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ మోటుమర్రి బాబాప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జవ్వాజి గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జగన్ అందరికీ సానుకూలమే : వెలంపల్లి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): రాష్ట్రంలో కేబుల్ ఆపరేటర్ల సమస్యలకు, ప్రజలందరికీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ మల్టీ సర్వీసెస్ కేబుల్ ఆపరేటర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం గాంధీనగర్ ధర్నా చౌక్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెల్లంపల్లి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ కేబుల్ ఆపరేటర్ల సమస్యలపై గౌతమ్ రెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డి ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల లోపే సమస్యలు పరిష్కరించే దశగా కృషి చేస్తున్నారని, కేబుల్ ఆపరేటర్లపై విధించిన విద్యుత్ పోల్ రెంటల్ చార్జీలను రద్దు చేయాలని, ఏపీ ఎస్ ఎఫ్ ఎల్ సంస్థను కేబుల్ ఆపరేటర్ల కమిటీ ద్వారా అని నిర్వహించాలని, ఇంకా వున్న ఇతర డిమాండ్ లు అన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసానిచ్చారు. గౌరవాధ్యక్షులు పి గౌతమి రెడ్డి మాట్లాడుతూ గతంలో కేబుల్స్ రంగం ఆదాయ వనరుగా ఉండేదని తెలిపారు. ప్రస్తుతం ఎంఎస్ఓ, బ్రాడ్ కాస్టింగ్ లో చేరటంతో అవకతవకలు తిరిగి నష్టాలతో నడుస్తూ నిరుద్యోగ సమస్య పెరిగిందని, నమ్ముకున్న ఆపరేటర్లకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. మన సంస్థలో ఆపరేటర్లకు నష్టాలు రాకుండా, సంస్థను కాపాడుకునేందుకు మనమంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బివి భాస్కర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏవి కృష్ణారెడ్డి, అధ్యక్షులు ఎస్ వెంకట్రావు, పమ్మి సురేష్, ఎన్ మారుతి హరిబాబు, ఉపాధ్యక్షులు యు భాస్కర్, వివిధ జిల్లాల నుండి కేబుల్ ఆపరేటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లెనినిజం అజరామరం

శతవర్ధంతి సభలో సిపిఐ(ఎంఎల్) కేంద్ర కమిటీ నాయకులు అరవింద్ సిన్హా

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): లెనిన్ భౌతికంగా దూరమై 100 సంవత్సరాలు గడిచిన ప్రపంచానికి అందించిన లెనినిజం అజరామరమని సిపిఐ(ఎంఎల్) కేంద్ర కమిటీ నాయకులు అరవింద్ సిన్హా అన్నారు. సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ శత వర్ధంతి సంవత్సర భాగంగా సోమవారం లెనిన్ సెంటర్ లో నివాళి కార్యక్రమాన్ని గుర్రం విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిన్హా పాల్గొని మాట్లాడుతూ ఫ్రాన్స్ దేశపు రాజధాని ప్యారిస్ మహానగరంలో కార్మిక వర్గ తిరుగుబాటు చేశారని శ్రమజీవులకు అధికారాన్ని సాధించగలరని రుజువు చేశారని తెలిపారు. ప్రపంచ కార్మిక వర్గ విప్లవ కేంద్రంగా రష్యాను సోషలిస్టు దేశంగా నిర్మిస్తూ కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రపంచవ్యాప్తం చేశారని కొనియాడారు. అనంతరం పీకే షాహి, ఎస్ ఝాన్సీలు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు, లెనినిజం స్ఫూర్తితో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు నిర్వహించారని, దేశానికి దిక్సూచిగా నిలిపారాన్నారు. కార్యక్రమంలో ప్రజా కళాకారులు, ఉద్యమాభిలాషులు, వామపక్ష అభిమానులు పాల్గొన్నారు.

రామాలయం విగ్రహ ప్రతిష్ఠ : చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

విశాలాంధ్ర-పెడన: పెడన మండలం ఉప్పల కలవగుంట గ్రామంలో నూతన రామాలయం మరియు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో కృష్ణా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల. హారిక పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గం వైసీపీ శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము వైసిపి నాయకులు కార్యకర్తలు భక్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

చంద్రబాబుతోనే అభివృద్ధి : కాగిత

విశాలాంధ్ర-పెడన: ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని పెడన నియోజకవర్గ ఉమ్మడి టిడిపి జనసేన పార్టీ శాసనసభ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్అన్నారు. ఈ మేరకు సోమవారం పెడన మండలం మడక గ్రామంలో టిడిపి జనసేన పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి మహాశక్తి బాండ్లను పంపిణీ చేసి రేపు అధికారంలోకి రాగానే తప్పక అమలపరుస్తామని కాగిత స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో సీఎం జగన్ ఈ రాష్ట్రంలో మద్యపాన నిషేధం అమలు చేస్తానని మహిళలకు వాగ్దానం చేసి ఈరోజు గల్లి గల్లి పల్లె మద్యం ఏరులై పారుతూ నాసిరకం మద్యం అమ్ముతున్నారని కాగిత అన్నారు. ఈనెల 28వ తేదీన తాడేపల్లిగూడెంలో జరిగే టిడిపి జనసేన బహిరంగ సభకు భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం ప్రోగ్రాం విజయవంతం చేయాలని కాగిత కృష్ణ ప్రసాద్ మరియు పంచకర్ల సురేష్ ఈ బహిరంగ సభ పోస్టర్ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు వేమూరు రాజబాబు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకు సాధన పోయిన ఏడుకొండలు, మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సీరం. ప్రసాద్ ఎంపిటిసి అర్జ వెంకట్ నగేష్, టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

3న బాపట్లలో మాలల సింహగర్జన

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మార్చి 3న హలో మాల-చలో బాపట్ల పేరుతో మాలల సింహగర్జన సభను నిర్వహిస్తున్నామని మాలమహాసభ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ఫ్రాన్సిస్ రాజు తెలిపారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సింహగర్జనకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ రాజు మాట్లాడుతూ కొంతమంది రాజకీయ లబ్ది కోసం ఎస్సీ వర్గీకరణను తెరపైకి తెచ్చి రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్నారని మండిపడ్డారు.ఎస్సీ వర్గీకరణ జరిగితే అది బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచినట్టె అన్నారు. మాలల సింహగర్జనకు తెలుగు రాష్ట్రాల నుంచి మాలలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు రాబోయే ఎన్నికల్లో మాలలకు జనాభా ప్రాతిపదికను ప్రాధాన్యత కల్పించాలని కోరారు. జనాభా సంఖ్యలో సుమారు కోటి మందికి పైగా మాలలు ఉన్నారన్నారు. తమకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన పార్టీలకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.మాలమహాసభ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ రానున్న శాసనసభ, లోక్ సభ సాధారణ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మాలలకు సమప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని కులాల కంటే మాలలే అధిక సంఖ్యలో ఉన్నారని ,ఈ సామాజిక వర్గాన్ని అణచివేయాలని చూసే ఏ రాజకీయ పార్టీ అయనా రానున్న ఎన్నికల్లో ఓటమిపాలు అవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిల్లి సురేంద్రబాబు,బేతాళ శరత్‌బాబు,చేబత్తిన ధనరాజు, నరేంద్ర సుధాకర్,మర్రి సాహుల్‌లాల్,తదితరులు పాల్గొన్నారు.

బీసీ అభ్యర్థి సీఎంగా ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బీసీల రాజ్యాధికారం ఉంటేనే వారి సమస్యలు రిష్కారం అవుతాయని అందుకోసం రాష్ట్రంలో కొన్ని బి.సి.రాజకీయ పార్టీలుగా ఉన్న ప్రజా కూటమి 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు పోటీ చేస్తున్నామని విజయం సాధించాక బీసీ ముఖ్యమంత్రిగా ఉంటారని ప్రజా కూటమి నాయకులు స్టం చేశారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనతా దళ్ బి బి కే అధ్యక్షులు బొమ్మసాని ముత్యాల రావు మాట్లాడుతూ భాగస్వామ్యమైన పార్టీలు అయిన జనతాదళ్ (బి. బి. కె)-64, ప్రజా పార్టీ.29,రాజ్యాధికార పార్టీ. 41. భారతదేశం పార్టీ.41. కలిసి పోటీ చేస్తున్నాయ అన్నారు.బి.సి.వాదంతో బీసీల పార్టీలన్నీ పెత్తందారులకు స్థానిక సామాజిక వర్గాల వారి వైపు మళ్లీ బీసీలకు అన్యాయం జరుగుతుందని గమనించిన కొన్ని బి.సి.రాజకీయ పార్టీలు కటమిగా ఏర్పడి బీసీ రాజ్యాధికారంగా బిసిలే ముఖ్యమంత్రిగా ఎందుకు కాకూడదు అనే ఆలోచనతో ఈ కూటమి ఏర్పడిందన్నారు. ప్రతి రాజకీయ పార్టీ నాయకుడు బీసీలకు అంత దమ్ము ధైర్యము ఆర్థిక వనరులు ఎక్కడినుండి వస్తాయని ఆలోచనలో విర్రవిగే కేంద్ర,రాష్ట్ర పార్టీలకు బుద్ధి చెప్పడానికే ప్రజా కూటమి ఏర్పడిందన్నారు. త్వరలో మరిన్ని పార్టీలు వచ్చి చెరుతాయని అప్పుడు మరిన్ని వివరాలు తెలుపుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర కోఆర్డినేటర్ మంజుల సుబ్బరాయుడు,ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేగలగడ్డ సంజీవయ్య,తదితరులు పాల్గొన్నారు.

భాజపా కార్మిక వ్యతిరేక విధానాలు ప్రతిఘటించండి

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్రంలో పాలక బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతిఘటించాలని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అనుబంధ జాతీయ కార్మిక సంఘం టీయూసీసీ పిలుపు నిచ్చింది. రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశం సోమవారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్ నందు జరిగింది. జాతీయ కమిటీ సభ్యుడు ఆర్.రామ్‌మోహన్ రావు ముఖ్య వక్తగా పాల్గొన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ, ప్రభుత్వ రంగ సంస్థల్ని కార్పొరేట్ వర్గాలకు దారాదత్తం చేశారన్నారు. రైతుల సమస్యలపై పోరాటం చేస్తున్న వారిపై దమన కాండకు పాల్పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ మిత్ర కూటమిని ఓడించాలని కోరారు. రాష్ట్ర నాయకులు పీవీ సుందర రామరాజు మాట్లాడుతూ టీయూసీసీ రాష్ట్ర మూడవ మహాసభలు మార్చి 24 న తిరుపతిలో జరుగనున్నాయని వాటిని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కేంద్ర కమిటీ సభ్యులు డీవీ ఎన్ రాజును రాష్ట్ర కమిటీ చైర్మన్‌గా, కన్వీనర్‌లుగా జేవీ నరసింహమూర్తి, ఎం. కోటేశ్వరరావు, నక్కా చిట్టి బాబు ఎంపికయ్యారు.

సంక్షేమ పాలన దేశానికే ఆదర్శం : ఆసిఫ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన యావత్ దేశానికే ఆదర్శమని ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆసిఫ్ అన్నారు. విజయవాడ 55వ డివిజన్ కార్పొరేటర్ శిరంశెట్టి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో గడపగడపకు మన ఆసిఫ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. జనసేన, బీజేపీ, టీడీపీ కూటమిగా ఉన్న గత ప్రభుత్వం ఆలయాలను, మసీదులను, చర్చిలను కూలగొట్టిందన్నారు. అన్ని వర్గాల ప్రజల మనోభావాలను దెబ్బతీశాయన్నారు. 2019లో టీడీపీకి 23 స్థానాలకు పరిమితం చేసి ప్రజలు బుద్ధి చెప్పినా చంద్రబాబుకు ఇంకా బుద్ధి రాలేదన్నారు. సుమారు ఆరు వందల హామీలిచ్చి 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ఒక్క హామీని సైతం నిలబెట్టుకున్న పాపాన పోలేదన్నారు. మళ్లీ నేడు ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకొని వస్తారని ఆయన ప్రశ్నించారు. జగనన్న ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నాయి అని అన్నారు రాబోయే ఎన్నికల్లో విజయం తథ్యమని అన్నారు కార్యక్రమంలో , ఏపీ ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి నాగేంద్ర పుణ్యశీల, కార్పొరేటర్లు బాపతి కోటి రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనారిటీ నాయకులు షేక్ బాజీ బాబా, సుభాని సల్మా సుల్తానా రాజు రమేష్, ఖాదర్, సునీల్, సలీం, మోసీన్ వాసు, బాబు, దేవిడ్, జీవన్, గని, సాయిబాబు, పద్మ, వసంత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

రేపు జనసేన-టీడీపీ భారీ బహిరంగ సభ

- పోతిన వెంకట మహేష్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈనెల 28వతేదీన తాడేపల్లిగూడెంలో జరగబోయే జనసేన, టీడీపీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్, నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ అన్నారు. సోమవారం కొత్తపేటలోని మా ఇల్లు ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. పొత్తులో భాగంగా కేటాయించాని 24 సీట్లు, పార్లమెంట్ 3మూడు సీట్లు గెలిపించుకోవాలన్నారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు, సమన్వయకర్తలు, రాష్ట్ర కమిటీ, నగర కమిటీ, అమ్మవారి ధార్మిక సేవ మండలి, తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష

విశాలాంధ్ర-వీరులపాడు: రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ఎన్నికల నిర్వహణలో బిఎల్వో ల పాత్ర క్షేత్రస్థాయి లో అతిముఖ్యమైనదని , వివాదాలకు తావులేకుండా వ్యవహరించాలని నందిగామ ఆర్డిఓ సాయిబాబు అన్నారు. మండలం జుజ్జూరు కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండలంలోని బిఎల్వో లతో ఆర్డిఓ సాయిబాబు సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎలక్షన్ విధులలో నిర్వర్తించాల్సిన విధులు పై శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణా తరగతులను సెక్టార్ ఆఫీసర్స్ , మాస్టర్ ట్రైనర్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రాజా కిషోర్,రూరల్ సీఐ చంద్రశేఖర్, బి ఎల్ వో లు, రెవిన్యూ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర-కంచికచర్ల: సచివాలయాల సిబ్బంది ఎవరైనా విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదని కంచికచర్ల ఎంపీడీవో అత్తోట దీప్తి తెలిపారు. ఎంపీడీవో దీప్తి సోమవారం మధ్యాహ్నం కీసర సచివాల యాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పలువురు సిబ్బంది గైర్హాజరవటంపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవో సచివాలయాన్ని సందర్శించిన సమయంలో మహిళా సంరక్షణ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మాత్రమే అందుబాటులో ఉన్నారు. ఏఎన్ఎం మీటింగ్ లోనూ, సర్వేయర్ డిప్యూటేషన్ లోను, ఇతర సిబ్బంది తమ తమ విధుల్లో ఉండగా, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ అంకమ్మ ఎటువంటి సెలవు పెట్టకుండా గైర్హాజరయ్యారు. దీంతో ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ కు షోకాజ్ నోటీసు ఇస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. సిబ్బంది తమకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని, అలసత్వం, గైర్హాజరు సహించేది లేదని ఈ సందర్భంగా ఎంపీడీవో తెలిపారు. ఏవో బాల శంకర్రావు ఎంపీడీవో వెంట పాల్గొన్నారు.